

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 31, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# శీనన్నకు నీరాజనం

## కొత్తగూడెంలో గడప గడపకు శీనన్న!

### కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం



కొత్తగూడెం, కెరటం న్యూస్ నెట్వర్క్

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గ మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాల్వంచ మండలంలోని గంగాదేవి గుప్పా, దంతెలబోర గ్రామాలను, కొత్తగూడెం మండలంలోని రామవరం, ప్రశాంత్ నగర్ గ్రామాలను సందర్శించారు. గడప గడపకు తిరుగుతూ మిగతా 2లో..




# బీఆర్ఎస్ కంచుకోట

- కాంగ్రెస్, వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో 15 కుటుంబాలు చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన లింగాల కమల్ రాజు

బోనకల్, కెరటం న్యూస్

బోనకల్ మండలం గోవిందపురం (ఎల్‌లో కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీ లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సమక్షం లో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకొని బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ లోకి కేసిఆర్ చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ మిగతా 2లో..

## ఖమ్మంలో చెన్నై షాపింగ్ మాల్ రెండో బ్రాంచ్

- సెప్టెంబరు 2న అట్టహాసంగా ప్రారంభం
- ప్రముఖ హీరోయిన్ కృతి శెట్టి హాజరు
- ముఖ్య అతిథులుగా మంత్రి పువ్వాడ, ఎంపీలు


2 లో




## ప్రభుత్వ స్కీంలా?
## బీఆర్ఎస్ పథకాలా?

- సెప్టెంబర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళనలు
- మోడీ పాలనలో ప్రజలపై ధరలు, పన్నుల భారాలు
- కార్పొరేట్లు, పెట్టుబడి దారులకు మాత్రం రాయితీలు
- ఆ రాయితీల భారం కూడా తిరిగి ప్రజలపైనే...!
- సమస్యలపై ప్రశ్నిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ దాడులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

4వ పేజీలో..



# శీనన్నకు నీరాజనం



(మొదటిపేజీ తరువాయి..)

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగ సీతారాములు, సర్పంచ్ తెల్లం అలివేలు, మల్లేష్, వీకా బక్కులు, కుంజా రామకృష్ణ, కాకాని ప్రసాద్, కాకా రమేష్, తుమ్మల శివారెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, పిట్టల రామారావు, ధర్మసోతు ఉపేందర్ నాయక్, సమ్మెట వెంకట అప్పారావు, తాళ్లూరి సత్యనారాయణ, ఆవుల మధు, ఇజ్జగాని రవిగౌడ్, పవన్, శ్రీరాములు, యర్రగుంట రవి, పాపోలు నాగేశ్వరరావు, తాళ్లూరి షణ్ముఖచారి, బొలగం పల్లి రవి, ప్రసాద్, చింతా నాగరాజు తదితరులు ఉన్నారు.

# మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట

(మొదటిపేజీ తరువాయి..)

పథకాలు చూసే పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరుగుతుందని వేల సంఖ్యల్లో నిత్యం పార్టీ లో చేరికలు జరుగుతున్నాయి అని కాంగ్రెస్ పార్టీని మధిర నియోజక వర్గం లో పాతర వేసే రోజులు వచ్చాయి అని, అందుబాటులో లేని, ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకోనీ ఎన్నికలు సమయం లో వచ్చి మాయమాటలు చెప్పి ఒట్లు వే వి ం చ ు క ు నే నాయకత్వంకు ప్రజలు తరిమి కొట్టాలనే ఆలోచనలో ఉన్నారు అని పార్టీ లో చేరిన కొత్త వారు




పాత వారు కలిసి కట్టుగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీనీ మరింత బలోపేతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఖమ్మం గుమ్మంలో చెన్నై షాపింగ్ మాల్

# రెండో బ్రాంచ్..

- సెప్టెంబరు 2న అట్టహాసంగా ప్రారంభం
- ప్రముఖ హీరోయిన్ కృతి శెట్టి హాజరు
- ముఖ్య అతిథులుగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామ, వద్దిరాజు, పార్ధసారధి




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వస్త్ర ప్రపంచంలో తన కంటూ ప్రత్యేకత కలిగి ఉన్న దిగ్గజ వ్యాపార సంస్థ ది చెన్నై షాపింగ్ మాల్ తన 26 వ శాఖను ఖమ్మంలో ప్రారంభించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. సెప్టెంబర్ 2వ తేదీన ప్రముఖ హీరోయిన్ కృతిశెట్టి చేతుల మీదుగా ఖమ్మం బైపాస్ రోడ్‌లోని కొత్త బస్టాండ్‌కు సమీపంలో తమ నూతన బ్రాంచీని ప్రారంభించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. గత ఏడాది కిందటే ఖమ్మంలోని కోర్టు సమీపంలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభించుకోగా, తాజాగా ఖమ్మంలోనే రెండో బ్రాంచీని ప్రారంభించుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో తొలుత జీన్స్ కార్నర్, తరువాత జేసీ బ్రదర్స్, ఆ తరువాత చెన్నై షాపింగ్ మాల్‌గా మారి వస్త్ర వ్యాపార రంగంలో తిరుగులేని దిగ్గజ సంస్థగా పేరుగాంచింది. కాగా సెప్టెంబర్ 2వ తేదీన జరిగే చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధసారధి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఖమ్మం మేయర్ నీరజ, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు.

### ఖమ్మం నగరంలో అలరిస్తున్న భారీ హెూర్డింగులు..

సెప్టెంబరు రెండో తేదీన ఘనంగా ప్రారంభం కానున్న ది చెన్నై షాపింగ్ మాల్ కు దాదాపు ఎర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఖమ్మం నగరంలో ప్రధాన కూడళ్లలో చెన్నై షాపింగ్ మాల్ భారీ హెూర్డింగులు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. దాదాపు అన్ని కూడళ్ళలో ఆకర్షణీయమైన కలర్ ఫుల్ హెూర్డింగులు దర్శనమిస్తున్నాయి.







## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బేషరతుగా

# రెగ్యులరైజ్ చేస్తాం!

- సెకండ్ ఏఎన్ఎంలకు పార్టీ పక్షాన ఇది నా హామీ
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని... రాగానే ఎటువంటి షరతులు లేకుండానే సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని... పార్టీ పక్షాన ఇది తన హామీ అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గత పదిహేను రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు సంఘీభావం తెలుపుతూ ఖమ్మం సమీకృత కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్ లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గత 15,16 ఏళ్లుగా కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 4500 మందిని రెగ్యులరైజ్ చేయాలని కోరితే అందుకు రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు పెడతామని, ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఇలాంటి షరతులు విధిస్తుందని ఇది సమంజసం కాదని మండిపడ్డారు. ఏళ్లుగా పనిచేస్తున్న వారికి ఖచ్చితమైన అవగాహన ఉంటుందని బేషరత్తుగా వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయకపోయినా ఖచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారి డిమాండ్లను బేషరత్తుగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏఎన్ఎం సోదరీమణులు పొంగులేటి శీనన్నకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్ ఆధ్వర్యంలో

# మంత్రి పువ్వాడకు కృతజ్ఞతలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ఎస్సీ కార్పొరేషన్ పరిధిలోగల సుమారు 100 షాపులకు పైగా షాపులు ఉన్నాయి. వీటిని 1983లో నిర్మించినారు. నిరుద్యోగులకు షాపులు ఇచ్చినారు ఆ షాపులకి 50 రూపాయల కిరాయి మాత్రమే నిర్ణయించారు. తరువాత 350 రూపాయలకు పెంచినారు. 2023 ఫిబ్రవరిలో 5000 రూపాయలకు పెంచడం జరిగింది. అట్టి షాపుల విషయాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆ విషయం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఎస్సీ ఎస్టీ బీసీల రూ.1000 మాత్రమే కిరాయి నిర్ణయించమని చెప్పినారు. వెంటనే ఎస్సీ కార్పొరేషన్ వారు అమలుపరిచారు. మంత్రి క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి మంత్రికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఖమ్మం నగర టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగర భాస్కర్ షాపు యజమానులను తీసుకొని కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కంచర్ల దయాకర్, అచ్చిన వెంకన్న, కృష్ణ ప్రసన్న, బొల్లెపల్లి విజయ్, తొగరు రమేష్, మెట్టు వెంకటేశ్వర్లు, ఎం రజబెల్లి, తెల్లూరి భాస్కర్, జి సంగయ్య, బద్రు నాయక్, బి సురేష్, ఎస్ కిరణ్ కుమార్, కే విశాలాక్షి, ఎస్ మంగమ్మ, ఎం సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీలు పువ్వాడ అజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు.





## అన్నదమ్ముల అనుబంధం

# కమనీయం రక్షాబంధం

## త్రివేణి పాఠశాలలో రక్షాబంధన ఉత్సవం

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో రక్షాబంధన ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు రక్షాబంధన్ తయారీ రాఖీ తయారీ పోటిని నిర్వహించారు గెలుపొందిన తల్లిదండ్రులకు ప్రశంసా పత్రాన్ని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో ఉన్న అన్నా చెల్లెలు అక్క తమ్ముడు ఆయన విద్యార్థిని విద్యార్థులు రాఖీలు కట్టుకుని మిఠాయిలు తిని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యం చొరవతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సమాజ రక్షనే తమ ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న పోలీసు సోదరులకు ఖమ్మం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు ఇతర పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి వారి ఆశీర్వాదాన్ని పొందారు ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ ఉత్సవమని అన్నా రు ఇంటి ఆడపడుచు ఆయన చెల్లెలికి అన్న సర్వదా రక్షగా ఉంటానని ప్రతిజ్ఞ చేయడం ఉండాలని కోరుకోవడమే ఈ రక్షాబంధన ఉత్సవమని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షాబంధనం అనేది కుటుంబంలోని అక్క తమ్ముడు అన్నా చెల్లెలు వారి యొక్క అనుబంధాలు ప్రేమలకు గుర్తని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వయసు ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీచైతన్య విద్యా సంస్థలు రద్దు చేయాలి

- పీడీఎస్‌యూ డిమాండ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

శ్రీచైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కరీంనగర్ జిల్లా డీఈఓ, హుజూరాబాద్ ఎంఈఓలను తక్షణమే సస్పెండ్ చేయాలని, కరీంనగర్ జిల్లా పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శులు రానా ప్రతాప్, శ్యామ్‌లపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పిడి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న అసెంబ్లీ సాక్షిగా కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ మాట తప్పినాడు అధిక ఫీజులు తీసుకుంటున్న విద్యార్థులు ప్రాణాలు పోతున్న కూడా ఏమి పట్టించుకోకుండా కేవలం ఎలక్షన్ల వైపు ఉన్న పరిస్థితి కేసీఆర్ చూస్తున్నారు. మరో పక్క తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య లాంటి స్కూలు గల్లి గల్లిన అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు వీటిపై చర్యలు తీసుకోవాలని వారన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా హుజూరబాద్ లో శ్రీచైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. విద్యాశాఖ అనుమతులు అడిగిన పీడీఎస్ యూ విద్యార్థి నాయకుల పై మోపిన తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలి.బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాష్ట్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలి వారన్నారు విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వ విద్య సంస్థను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలలో జరుగుతున్న ఫీజుల దోపిడీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలిని వారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు సాగర్ సంపత్ ప్రభావతి రేణుక ఆసిఫ్ సాయి మహేష్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్కీంలా? బీఆర్ఎస్ పథకాలా?

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వ స్కీంలు బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఎన్నికలకు ఆరు, మూడు నెలల ముందు ప్రకటించే పథకాలు మోసపూరితమని అన్నారు. ఈ పథకాలనైనా 'గులాబీ' పథకాలుగా కాకుండా అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతోందని అన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు రాయితీలిస్తూ సామాన్యులపై భారాలు వేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబరు నెలలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. 2018లో ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీ వడ్డీలకే సరిపోతుందన్నారు. వడ్డీలు చెల్లించకపోతే రుణమాఫీ వర్తించదని, కొత్త రుణాలు ఇవ్వమనడంతో రైతులు ప్రైవేట్ గా అప్పుచేసి వడ్డీలు చెల్లించారన్నారు. రెన్యువల్ అయినా కాకపోయినా కొర్రీలు పెట్టకుండా 2018 నవంబర్ 11 కు ముందు ఉన్న రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 నుంచి ఆందోళనలకు పిలుపునిచ్చారు. 1 నుంచి 7 వరకు ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, సెకండ్ ఏఎన్ఎంల క్రమబద్ధీకరణ, ఖాళీలకు తగినట్లుగా టీచర్ పోస్టుల భర్తీ తదితర సమస్యలపై ఆందోళనలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు.

**200శాతం పెరిగిన ధరలు..**



9 ఏళ్ల మోడీ ప్రభుత్వ కాలంలో 50 శాతంగా ఉన్న ధరల పెరుగుదల 200 శాతానికి చేరిందని నున్నా నాగేశ్వరరావు అన్నారు. కిలో కందిపప్పు రూ.90 నుంచి రూ.170కి చేరిందని, నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ఇలా అన్నింటి ధరలు పెరిగాయన్నారు. రక్షాబంధన్ కానుక పేరుతో కేంద్రం రూ.200 గ్యాస్ ధరను తగ్గించిందని, అంతర్జాతీయంగా సహజ ముడి వనరుల ధరలు తగ్గిన దృష్ట్యా సిలిండర్ ధరను రూ. 400 తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ హయాంలో రూ. 15లక్షల కోట్ల భారం దేశ ప్రజలపై పడిందన్నారు. ధరల భారంతోనే ఇబ్బంది పడుతుంటే జీఎస్టీ పేరుతో పన్నుల భారం వేస్తున్నారని తెలిపారు. పన్నులు, ధరల భారంతో దేశంలో పేదరికం పెరిగి 40 శాతం ప్రజానీకం పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడుతుందన్నారు. 57శాతం మహిళలు, 67శాతం పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు చెప్పారు. 67 ఏళ్లలో 14 మంది ప్రధానులు రూ.55.87 లక్షల కోట్ల అప్పులు చేస్తే మోడీ 9 ఏళ్లలో రూ. 100 లక్షల కోట్లు అప్పు చేసినట్లు వివరించారు. కార్పొరేట్, పెట్టుబడుదారుల రాయితీ కోసం చేసిన అప్పుల భారం ప్రజలపై వేస్తున్నారన్నారు. పెట్టుబడిదారులకు 10శాతం పన్ను తగ్గించి, సామాన్యులపై 18శాతం పన్ను భారం వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను బాహాటంగానే ప్రైవేటీకరిస్తున్నట్లు మోడీ ప్రకటించడాన్ని బట్టి కార్పొరేట్ శక్తులకు ప్రధాని ఎంతలా కొమ్ము కాస్తున్నాడో అర్థం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీకి నిధుల కోత, సహజ సంపదను పెట్టుబడిదారులకు కట్టబెట్టడం, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల పై దాడులు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు మోడీ హయాంలో అధికమయ్యాయని తెలిపారు. ప్రజాస్వామ్యం అమలు కాని దేశాల్లో ప్రపంచంలోనే 112 వ స్థానంలో మన దేశం ఉండటం గమనార్హం అన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ దాడులూ అధికమే..**

రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల వివిధ అంశాలపై నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులతో దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. టీచర్ పోస్టులు పెంచాలని ఆందోళన చేసిన బీఎడ్ అభ్యర్థులపై, తమ పోస్టులను రెగ్యులరైజేషన్ చేయాలని నిరసన తెలిపిన ఆశా వర్కర్లపై ఒకేరోజు పోలీసులు అమానుషంగా వ్యవహరించడం దారుణం అన్నారు. రాష్ట్రంలో 20వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న కేవలం 6,500 పోస్టులను మాత్రమే భర్తీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ స్కీమ్ లుగా మారాయని ధ్వజమెత్తారు. దళితబంధు పథకంలో ఒక్కొక్క ఎమ్మెల్యే రూ 3 లక్షల వరకు లంచం తీసుకున్నట్లు స్వయంగా సీఎం ప్రకటించినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలకు బదులుగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాటరీ సిస్టం ద్వారా అర్హులను ఎంపిక చేయాలని కోరారు. రూ.లక్ష బీసీ పథకానికి జిల్లాలో 26,500 మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 1500 మందికి చెక్కులు పంపిణీ చేశారని తెలిపారు. మైనార్టీలు 8,000 మంది దరఖాస్తు చేస్తే కేవలం 100 మందిని మాత్రమే ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత లోపిస్తుందని, అవి కేవలం బీఆర్ఎస్ పథకాలుగా మారుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెరుగుదలకు నిరసనగా సెప్టెంబర్ లో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు 2 నుంచి ప్రచారం ప్రారంభించి, 5న మండల కేంద్రాలు, 7న జిల్లా కేంద్రాల్లో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, నాగుల్ మీర, ఎంఏ జబ్బార్, ఉపేందర్ పాల్గొన్నారు.

## వొట్టే జానయ్య యాదయ్యపై దాడుల్ని ఆపండి

- బహుజన బిడ్డ కుటుంబానికి ప్రతి ఒక్కరం అండగా నిలబడదాం
- డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ పిలుపు
- హౌస్ దిగ్బంధన చేసిన పోలీసులు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బహుజన బిడ్డలపై ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తుందని , ఈ క్రమంలోనే సూర్యాపేట వొట్టె జానయ్య యాదవ్ పై పోలీసులు అక్రమంగా కేసులుపెట్టి నిర్బంధాలకు , దాడులకు దిగుతున్నారని , దీనిని ప్రతి ఒక్క బహుజనుడు ఖండించాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ పిలుపునిచ్చారు . ఎలాంటి వివాదం లేని జిల్లా సహకార గిడ్డంగుల చైర్మన్ వొట్టె జానయ్య యాదవ్ పైన ఆయన కుటుంబ సభ్యుల పైనా కిడ్నప్ వంటి అక్రమ కేసుల్ని బనాయించి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇది అన్యాయమన్నారు . ఆధిపత్య కుల పార్టీలు తమ గెలుపు కోసం బహుజనుల్ని భయభ్రాంతులకు గురిచేసి ఓట్లు వేసుకోవాలని చూస్తోందని , దీన్ని ప్రతి ఒక్క బిసి , ఎస్సీ , ఎస్టీ ముస్లిం మైనారిటీ బిడ్డలు గుర్తించి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ ఓట్లు కూడా రాకుండా చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు . బహుజనాల్లో చైతన్యం వచ్చిందని , పల్లెలకు పల్లెలు బహుజనులు ఏకమవుతున్నారని రానున్న ఎన్నికల్లో తప్పకుండా బిఆర్ఎస్ కి తగిన బుద్ధి చెప్తారన్నారు.



## గడప గడపకు శీనన్న!

### కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం

కొత్తగూడెం, కెరటం న్యూస్

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గ మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాల్వంచ మండలంలోని గంగాదేవి గుప్పా, దంతెలబోర గ్రామాలను, కొత్తగూడెం మండలంలోని రామవరం, ప్రశాంత్ నగర్ గ్రామాలను సందర్శించారు. గడప గడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగ సీతారాములు, సర్పంచ్ తెల్లం అలివేలు, మల్లేష్, వీకా బక్కులు, కుంజా రామకృష్ణ, కాకాని ప్రసాద్, కాకా రమేష్, తుమ్మల శివారెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, పిట్టల రామారావు, ధర్మసోతు ఉపేందర్ నాయక్, సమ్మెట వెంకట అప్పారావు, తాళ్లూరి సత్యనారాయణ, ఆవుల మధు, ఇజ్జగాని రవిగౌడ్, పవన్, శ్రీరాములు, యర్రగుంట రవి, పాపోలు నాగేశ్వరరావు, తాళ్లూరి షణ్ముఖచారి, బొలగం పల్లి రవి, ప్రసాద్, చింతా నాగరాజు తదితరులు ఉన్నారు.







# మానవ సంబంధాలకు ప్రతీక రాఖీ

- ప్రేమ, ఆప్యాయతకు నిలువెత్తు నిదర్శనం..
- ఐకమత్యంతో ఘనంగా జరుపుకోవాలి..
- ఎంపీ నామ నాగేశ్వరరావు రాఖీ పండుగ శుభాకాంక్షలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మనసున మమతని నింపుకున్న ప్రతి అక్కా చెల్లెళ్లు, అన్నా దమ్ములందరికీ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిరునవ్వుకు చిరునామా, మంచికి మారు పేరు, మమతకు ప్రతి రూపం ఆప్యాయతకు నిలువెత్తు రూపమే అన్నా చెల్లెళ్ళ అనుబంధమని అన్నారు. ఆత్మీయ అనుబంధాలకు రాఖీ పండుగ ఒక తీపి గుర్తు అన్నారు. అన్నకు చెల్లెలు కష్టాల్లో తోడుగా నిలుస్తాననే నమ్మకం, భరోసానే ఈ రక్షా బంధన్ పండుగ అన్నారు. సమస్యల చిక్కుముడి నుంచి విడుదల కలగాలని, జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చెల్లెలు అన్నా తమ్ముళ్లకు రాఖీ కడుతుందన్నారు. అమ్మలోని మొదటి అక్షరం, నాన్నలోని చివరి అక్షరం కలిపి దేవుడు సృష్టించిన ప్రేమ రూపమే అన్న అని అన్నారు. మానవ సంబంధాల మెరుగుదలకు ఈ పండుగ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు.ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో మానవీయ సంబంధాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్న ఈ తరుణంలో రాఖీ పౌర్ణమి పండుగలను ఊరువాడలా నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. సోదరభావాన్ని, స్నేహ బంధాన్ని తెలియజేస్తూ, శాంతి, సౌభ్రాతృత్వాలను పరిమళింపజేసేలా రక్షా బంధనాన్ని జరుపుకోవటం అనాదిగా ఆనవాయితీగా వస్తుందన్నారు. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. సంప్రదాయాలు ఉట్టిపడేలా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ రక్తం పంచుకుని పుట్టిన సోదరుల మధ్యే కాదు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా, ఒక సోదరుడు, సోదరి భావనలతో రాఖీ కట్టడం జరుగుతోందని, కేవలం సోదరీసోదరుల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐకమత్యానికి ఈ పండుగ దోహదం చేస్తుందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు

సోదరుల ఉన్నతిని కోరుతూ సోదరీమణులు కట్టే రక్షా బంధన్ అనుబంధానికి గుర్తుగా జరుపుకుంటారని అన్నారు. ప్రజలందర్నీ ఐకమత్యం చేసేందుకు ఈ పండుగ అందర్నీ ప్రోత్సహిస్తుంద న్నారు. రాఖీ అంటే ఒక రక్షా బంధమని, అక్కా, చెల్లెళ్లను తాము కాపాడతామని అన్న భరోసా ఇవ్వడమని పేర్కొన్నారు. రాఖీ పండుగకు ఎంతో చారిత్రక ప్రాశస్త్యం కూడా ఉందన్నారు. అనుబంధాలను గుర్తు చేసేది ఈ పండుగ అన్నారు. కాలం మారినా దేశం దాటినా చెరిగిపోని అనుబంధమే రక్షా బంధం అన్నారు.సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అని పేర్కొన్నారు. మానవ సంబంధాలకు , అనుబంధాలకు ప్రతీగా నిలిచే పండుగ అన్నారు. ఎంతో విశిష్టత కలిగిన రాఖీ పండుగ వెనుక పెద్ద చరిత్రనే ఉందని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## రాఖీ పర్వదినం సందర్భంగా అక్కలు, చెల్లెమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తోడబుట్టిన అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే (గురువారం)రాఖీ బంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగ సందర్భంగా ప్రజలందరికీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీల పండుగ తెలియజేస్తుందని వెల్లడించారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని, రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని అన్నారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెల్లు ఆకాంక్షిస్తారని వివరించారు. మానవ సంబంధాలను, కుటుంబ అనుబంధాలను మరింతగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కార్యా చరణ కొనసాగుతున్నదన్నారు. మానవీయ పాలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పలు పథకాలు వృద్దులు తదితర రక్షణ అవసరమైన వర్గాలకు భరోసానందిస్తున్నాయన్నారు.˝కలజనుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఅర్ గారు సంపదను సృష్టించి సకలజనులకు పంచుతూ కొనసాగుతున్న ప్రగతి ప్రస్థానం రాష్ట్ర ప్రజల



నడుమ సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తూ, సహోదర భావాన్ని పెంచుతున్నదని స్పష్టం చేశారు. అనేక పథకాలను అమలు చేస్తూ, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానందిస్తూ, కేసీఅర్ గారి ప్రతి ఇంటికి పెద్దన్నలా రక్షణగా నిలిచి, ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయ ప్రస్థానాన్ని సాగిస్తూ, దేశానికే దిక్సూచిగా నిలిచారని పేర్కొన్నారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## టీహెచ్‌డబ్ల్యుడిఎంఓస్ ఫోరం జిల్లా అధ్యక్షులు

# కోటపాటి రుక్మారావుకి ఘన సన్మానం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ వసతి గృహ సంక్షేమ అధికారిగా "ప్రశంసా పత్రం" పొందిన తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు కి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఏర్పడటం చాలా సంతోషంగా ఉంది, అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ వసతి గృహాలను పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, మంచి మార్గంలో నడిపిస్తూ, వారికి మంచి సర్వీస్ అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు వినోద్, ప్రచార కార్యదర్శి రమేష్ బాబు, ఈసీ మెంబెర్స్, ఇందిరా, రత్న కుమారి (మున్నీ), రవి, అనిల్, అజారుద్దీన్, తిరుపతిరావు, చలపతి తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంల దీక్షకు వైఎస్ఆర్‌టీపీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి

# తుంపాల కృష్ణమోహన్ సంపూర్ణ మద్దతు

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

గత 15 రోజులుగా ఖమ్మం కొత్త కలెక్టరేట్ వద్ద ఏఎన్ఎం లు దీక్ష ను కొనసాగిస్తున్నారు తమ న్యాయమైన డిమాండ్ తెలియచేస్తూ రెగ్యులర్ చెయ్యాలి అని పరీక్షలు పెట్టకుండా అందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు ఈ సంధ్బంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారు అక్క చెల్లెమ్మ ల కోసం ఏఎన్ఎం ల వ్యవస్థను తీసుకొని వచ్చి వారికి సముచిత స్థానాన్ని ఇచ్చారు ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు %ూచీవీ% అక్క చెల్లెమ్మలను విస్మరించాయి కరోన సమయములో మీరు సమాజానికి చేసిన సేవ మరువలేనిదని దీక్షకు దిగిన వారిని ఉద్దేశించి మాట్లాడారు మీ సమస్యలను షర్మిల అక్క దృష్టికి తీసుకొని వెళ్తా అని తెలియచేశారు ఏఎన్ఎం అక్క చెల్లెమ్మ లతో రాఖీ కట్టించుకున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మీసేవ సమస్యలు పరిష్కరించాలని వినతి

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం రూరల్ తహసిల్దార్ కు బుధవారం ఖమ్మం రూరల్ మండల మీసేవ నిర్వాహకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు మాట్లాడుతూ 2017 నాటికి మీసేవ కేంద్రాల ద్వారా 10 కోట్ల లావాదేవీలు జరిగాయని, దీంతో తెలంగాణ ఐటీ రంగానికి దేశవ్యాప్తంగా పేరొచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటున్న మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు లేకుండా పోయిందని వారు వాపోయారు. ఒకప్పుడు ఒక్కొక్క మీసేవ నిర్వహణ కేంద్రం ద్వారా నలుగురికి జీవనోపాధి లభించేదని, ప్రస్తుతం ఒకరు బతకటమే కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2010లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని, కమీషన్లు పెంచాలని, ధరణికి సంబంధించిన సర్వీసులు అన్నీ మీసేవ లాగిన్ లోనే ఉంచాలని, ప్రతి మీ సేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు, ప్రతి సంవత్సరం చెల్లించే ఏఎంసి ఫీజులు రద్దు చేయాలని, స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ తాసిల్దార్ పీవీ రామకృష్ణ మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం మీసేవ నిర్వాహకులు తాసిల్దారును శాలువాతో ఘనంగా సత్కరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మీసేవ నిర్వాహకులు ఆనంద్, సురేష్, సిర్రా నాగయ్య, రమేష్ బాబు, కందుల మంగయ్య, నరేష్ పాల్గొన్నారు.

### మీసేవ నిర్వాహకులు బాధ్యతాయుతంగా ఉండాలి: రూరల్ తాసిల్దార్ పీవీ రామకృష్ణ

మీసేవ నిర్వాహకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఖమ్మం రూరల్ తాసిల్దార్ పివి రామకృష్ణ సూచించారు. బుధవారం ఖమ్మం రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కస్టమర్లు చేసుకునే దరఖాస్తులను సంపూర్ణంగా పూరించి, సంతకాలు, అవసరమైన పత్రాలు జత చేసి ఆన్లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ-2 క్రాంతి కుమార్ పాల్గొన్నారు.